తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

ఆదివారం

28 డిసెంబర్ 2025

పేజీలు : 8

Follow :




## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**కనగల్, డిసెంబర్ 27 (జనంసాక్షి)**

వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు వైరుకు చేయి తగిలి షాకు కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన దేప వారి గూడెంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై కే రాజీవ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దే ప. వనమ్మ (58) తమ వ్యవసాయ పొలము వద్దకు చేరుకుంది. అదే సమయంలో ఆమె కుమారుడు నువ్వు పొలము వద్దకు ఎందుకు వచ్చావు తిరిగి వెళ్లిపోవడానికి ఇబ్బందిగా ఉంటది ఇంటికి పొమ్మని చెప్పగా ఆమె తిరిగి పొలం గట్టుపై (వరము) నడుచుకుంటూ వెళుతుండగా కాలుజారి కింద పడిపోవు తున్న సమయంలో అకస్మాత్తుగా చెయ్యి పైకి లేపడంతో విద్యుత్ వైరుకు తగిలి షాక్ గురికాగా అందుబాటులో ఉన్న ఆమె కుమారుడు దే ప మహేందర్ రెడ్డి హుటా హుటిన వచ్చి కట్టేతో వైర్లు కొట్టగా ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు కుమారుడు తెలియజేయగా, ఇట్టి విషయంపై మృతురాలని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతురాలి కుమారుడు మహేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డు

హనుమాన్ నగర్ (పాతూరు) కాలనీలో గత కొంత కాలంగా కుక్కలు పెద్ద సంఖ్యలో బజార్లలో గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో ప్రజలు, చిన్నారులు, మహిళలు, వాహనదారులు రాత్రి వేళల్లో బయటికి వెళ్లాలంటే భయాందోళనలు చెందుతున్నారు. నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సహకారంతో మొదటి వార్డు సభ్యులు బూడిద మంజుల మల్లేష్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ నుండి కుక్కలను పట్టేవారిని తీసుకొచ్చి శనివారం రోజున దాదాపు 30 నుండి 40 కుక్కలను దగ్గర ఉండి పట్టించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీలోని ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న అందుబాటులో ఉంటానని కాలనీవాసులు సహకరించాలని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తాను అని అన్నారు. కుక్కల బెడద నుండి విముక్తి కల్పించిన మొదటి వార్డు సభ్యులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# దేవరకొండ నియోజకవర్గాన్ని మరో కొండంగల్ గా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, డిసెంబర్ 27 (జనంసాక్షి)**

దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందురు రఘువీర్ రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నూతన సర్పంచులను,శాలువాతో సత క్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల నూతన పాలకవర్గాలకు సూచించారు. నిత్యం గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ప్రజలు ఇచ్చిన గుర్తింపును నిలబెట్టుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి చేయడంతో పాటు పల్లెల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల సంతోషమే లక్ష్యంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, త్వరలో మిగిలిన హామీల్ని కూడా అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలో జరిగిన మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్నినిలబెట్టుకుందని తెలిపారు. 180చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందగా, 50స్థానాల్లో బీజేపీ, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, నూతన సర్పంచులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతి పత్రం

**భువనగిరి, డిసెంబర్ 27(జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ల కోసం జారీ చేసిన జీవో నం. 252ను తక్షణమే సవరించాలని మరియు అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతి పత్రంఅందజేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు,ఉపాధ్యక్షుడు గుజ్జ నరేష్, కృపానగర ఫణిదర్, ప్రధాన కార్యదర్శి దేశ్ పాండ్ నరసింహ, కోశాధికారి మొగిలిపక రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విడతలశవారీగా యూరియాను తీసుకెళ్లాలి

**ఆత్మకూర్ (ఎస్) (జనంసాక్షి):**

రైతులు ఒకే దఫా కాకుండా విడతల వారీగా యూరియాను తీసుకెళ్లాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు జ్ఞానేశ్వరి దేవి అన్నారు. శనివారం ఆత్మకూరు ఎస్ మండలం లోని ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ సెంటర్, ఏపూర్ పిఎసిఎస్ కేంద్రాలలో యూరియా నిల్వలను పరిశీలించారు. రైతులకు ఎల్లవేళలా యూరియా అందుబాటులో ఉంటుందని తెలియ జేశారు. రైతులు సీజన్ కు సరిపడేంత ఒకేసారి కాకుండా అవసరం వచ్చినప్పుడు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దంతాల దివ్య, పిఎసిఎస్ సీఈవో లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శివ మూర్తి, రైతులు పాల్గొన్నారు.



# అంగడిపేట గ్రామ పంచాయతీ యువ సర్పంచ్ "చిరు" సత్కారం..!

**పి.ఏ.పల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి )**



పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రమావత్ చిరంజీవి మరియు ఉప సర్పంచ్ లను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మరియు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి,షీల్డ్ బహుకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అంగడిపేట గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు.అదేవిధంగా తన గెలుపు కొరకు పనిచేసిన నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడియ నాయక్,గ్రామ ఉప సర్పంచ్ వీరమళ్ళ యశోద సతీష్ , అంగడిపేట మాజీ సర్పంచులు సరస్వతి పాండు నాయక్, వెంకట్ రెడ్డి,వీరమల్ల పరమేష్,బొల్లు గోవింద్ యాదవ్,విడియాల రామయ్య తదితరులు ఉన్నారు.



దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ యందు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన పి.ఏ.పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి మరియు ఉప సర్పంచు కట్టిబోయిన వెంకటయ్య లను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మరియు దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,పాల్వాయి వెంకట్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కొండల్,నాగేష్,శ్రీనివాస్,కొండల్ కోటేష్,ప్రసాద్,ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు. జనంసాక్షి,పి.ఏ.పల్లి



## ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ మరణం తీరని లోటు



దేవరకొండ, డిసెంబర్ 27(జనంసాక్షి)

ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ మరణం నల్గొండ జిల్లాకు ఓ విషాదమాని జాతీయ అధ్యక్షులు, ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లాబోర్డ్ హజ్రత్ మౌలానా ఖాలిద్ సైఫుల్లా రహ్మానీ సాహెబ్, జమిఅత్ ఉలామా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హజ్రత్ మౌలానా షాహ్ సయ్యిద్ ఎహ్ సానుద్దీన్ సాహెబ్, అమీర్ షరిఅత్, తెలంగాణ హజ్రత్ మౌలానా షాహ్ ముహమ్మద్ జమాలుర్ రహ్మాన్ సాహెబ్ లు అన్నారు. శనివారం ముఫ్తి జావెద్ హుస్సేన్ స్మరణ సభ కు అన్ని జిల్లాల నుండి జమ్మియతుల్ నేతలు, ముస్లిం మత పెద్దలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జమియతుల్ నేతలు మాట్లాడుతూ ముఫ్తి ఇస్లాం మతం యొక్క వెలుగును వ్యాప్తి చేశారని, వారు మదర్సాలకు పరిమితం కాకుండా, ప్రజలను నైతికంగా మరియు మతపరంగా విద్యావంతులను చేసారని గుర్తు చేశారు. దివంగత గురువు, ముఫ్తీ జావెద్ హుస్సేన్ ఖాస్మీ రహమతుల్లాహి అలిహ్ పట్టణంలో ఒక పవిత్రమైన మరియు మార్గదర్శక నాయకుడని. ఆయన మార్గదర్శకత్వం మరియు మతపరమైన సేవలు వందలాది మందిని ప్రభావితం చేశాయని తెలిపారు. దేవరకొండలో ఆయన మతపరమైన మరియు సామాజిక సేవలు గమనార్హ మైనవి మరియు అనుసరించదగినవని అన్నారు.మదర్సా నుండి పట్టభద్రులైన తర్వాత, ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ మదర్సా మిస్బాహుల్ ఉలూమ్ దేవరకొండ నిర్వహణ విధిని మరణించే వరకు నిర్వహించారని,ఈ సంస్థకు చెందిన హాఫిజ్‌లు మరియు పండితులు ప్రపంచంలోని ప్రతి మూలలో మతాన్ని సేవిస్తున్నారని గుర్తు చేసారు. పట్టభద్రులైన వెంటనే, ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ తన ప్రాంతంలో ఇమామ్ విధులను నిర్వహించడం ప్రారంభించారని, ప్రారంభంలో, ఆయన అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని,కానీ ఆయన ఎప్పుడూ ఆశ కోల్పోలేదని తెలిపారు.మరియు మతానికి సేవ చేయడంలో అంకితభావంతో కొనసాగారని అన్నారు. దేవరకొండలోని పాత మసీదు, జామా మసీదు మరియు కుతుబ్ షాహీ మసీదులో ఇమామ్ విధులను నిర్వహించారని, ప్రజలు ఆయనను మార్గదర్శకత్వం కోసం సంప్రదించేవారు, మరియు ఆయన ఎప్పుడూ న్యాయం మరియు సమానత్వం గురించి మాట్లాడేవారని అన్నారు.ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ వ్యక్తిత్వం పవిత్రత, హేమత్వం మరియు జ్ఞానం యొక్క అందమైన మిశ్రమని, ఆయన మృదు స్వభావి, ఓర్పుతో మరియు ప్రజల సమస్యల పట్ల సానుభూతితో ఉండేవారని కొనియాడారు.దేవరకొండలో మతపరమైన ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడల్లా, ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ శాంతిని పునరుద్ధరించడానికి తన ప్రభావాన్ని ఉపయోగించేవారని,అంత్యక్రియలకు వేలాది మంది హాజరయ్యారు, ఇది ఆయన గొప్పతనానికి సాక్ష్యం. ఆయన జీవితం, మతానికి సేవ చేయడమే గొప్ప విజయం అనే ఉదాహరణ. అల్లాహ్ ముఫ్తీ జావెద్ హుస్సేన్ రహమతుల్లాహి అలిహ్ ను జన్నత్‌లో ఉన్నత స్థానాన్ని ప్రసాదించాలని, మనందరికీ ఆయన బోధనలను అనుసరించి మతానికి సేవ చేయడానికి తౌఫీక్ కలగాలని ఈ సందర్భంగా దుఆ చేసారు. ఈ కార్యక్రమంలో మౌలానా యాసిర్ ఖాస్మి, మౌలానాలు, హాఫిజ్ లు, అలీమ్ లు, దేవరకొండ ముస్లిం సమాజం తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల అక్రమ అరెస్టను ఖండిస్తున్నాం

### బిఆర్ఎస్ రాపోలు నవీన్ కుమార్..

నేరేడుచర్ల (జనంసాక్షి) :



జర్నలిస్టుల అక్రమ అరెస్టను ఖండిస్తున్నామని బిఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారని, ఉక్కు పాదంతో అణిచివేస్తున్నారు,జర్నలిస్ట్ లకు ధర్నా చేసే హక్కు లేదా, దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ. జర్నలిస్టులకు కేసీఆర్ 26,000 అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు.రిపోర్టింగ్ జర్నలిస్టులకు,డెస్క్ జర్నలిస్టులకు అనే తేడా లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, మేము అధికారంలోకి వస్తే ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలాలను ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అక్రిడేషన్ కార్డులను 10 వేలకు తగ్గించడం దుర్మార్గమన్నారు. బిఆర్ఎస్ పార్టీ పక్షాన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుంది అని అన్నారు.

## శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి):

భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కుల గ్రామంలోని శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన క్యాలెండర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత, గ్రామ సర్పంచ్ చుక్క శోభ శంకర్, ఉపసర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సూకల దేవి, లింగస్వామి, కొమ్ము భారతమ్మ, బాబు, పడమటి శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి అలివేలు, తిరుమలేష్, షేక్ హసీనా, జాంగిర్, మంచాల శంకర్, కట్కూరి శేఖర్, బోగస్ శేఖర్, మంచాల నవీన్, వేణుగోపాల చారి, చిలకమర్రి వంశీ చార్యులు, భువనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ దోటి చంద్రమౌళి

గుర్రంపోడు, డిసెంబర్ 27, (జనంసాక్షి)

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన శిలివేరు కృష్ణయ్య వారం రోజుల క్రితం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో, వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ క్రమంలో శనివారం రోజున మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడు శిలివేరు కృష్ణయ్య భార్య బుచ్చమ్మకు చంద్రమౌళి ఆర్థిక సహాయాన్ని అందజేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు మెంబర్ పగిళ్ల కళ్యాణి – రమేష్,7వ వార్డు మెంబర్ ఆవుల రాంబాబు, 8వ వార్డ్ మెంబర్ దోటి లింగమ్మ– శంకర్, బిఆర్ఎస్ నాయకులు షేక్ సిరాజ్, పగిడిమర్రి వెంకటేశం ,దోటి గణేష్, కొండ పెద్దులు, దోటి పెద్దులు , దోటి శీను , శిలివేరు యాలాద్రి, దోటి రవి,కట్ట శివ ,శిలివేరు అశోకు, శిలివేరు రామస్వామి,తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.





## ఈ నెల 29న జరిగే రాష్ట్ర వ్యాప్త ధర్నాలను

# జయప్రదం చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
రానున్న మున్సిపల్, ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సంఘ జిల్లా స్థాయి ముఖ్య నేతల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీసీలు 50 శాతం సీట్లు గెలిచి సత్తా చాటారని, అయినప్పటికీ చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ పార్టీ తన నిబద్ధతను చాటుకోవాలని, బీజేపీ కూడా బీసీ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ డిమాండ్ పట్ల బీసీ హక్కుల సాధన సమితి గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు.29న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల ముందు బీసీ రిజర్వేషన్ సాధన కొరకై ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. సంఘ జిల్లా అధ్యక్షులు దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్,జిల్లా నాయకురాలు దేశగాని హేమలత పాల్గొన్నారు.

# పశువులకు సోకే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

### నూతన సర్పంచ్, మల్లెపాక సాయి బాబా

**తుంగతుర్తి డిసెంబర్ 27 (జనం సాక్షి)**
రైతులు తమ పశువులకు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి గ్రామ నూతన సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు, శనివారం మండల కేంద్రంలో గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు రైతులు అందరూ గొర్రెల మరియు మేకల పెంపకదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మందలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ బి.రవి ప్రసాద్ గారు,పశుమిత్ర గణేష్ మరియు గొర్రెల పెంపకదారులు ఉప్పుల ఇస్తారి మల్లమ్మ వెంకన్న బొంకూరి నవీన్ గణేష్ గంగరాజు మున్న మున్న సందీప్ బోర లింగన్న మహేష్ లింగయ్య బొంకూరి ఎల్లయ్య బొజ్జ వెంకట్ నరసయ్య రవి మున్నా సోమయ్య కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 3500 గొర్రెలకు మరియు 750 మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది





## మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ

# ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**చంద్రుగొండ, డిసెంబర్ 27( జనంసాక్షి ):**
మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మాస్టారు ఈకే శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం చంద్రుగొండలో కంభంపాటి కాంప్లెక్స్ వెనుక గ్రామ సేవ యజ్ఞం నిర్వహించారు. అనంతరం హోమియో వైద్యం పై అవగాహన కల్పించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రధానంగా షుగర్ మోకాళ్ళ నొప్పులు మహిళా సంబంధిత వ్యాధులు బిపి తదితర వ్యాధులకు మందులు అందజేశారు. అనంతరం అక్కడికి వచ్చిన వాలంటీర్స్ కు గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గండికోట రవిచంద్ర మాట్లాడుతూ మానసిక ప్రశాంతతతోనే వ్యాధులు దూరమవుతాయని ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా మనసు ప్రశాంతత పొందుతూ చేసే పనిలో నిమగ్నం అవటానికి పరిపూర్ణంగా చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ టి రవికాంత్ జి కృష్ణమూర్తి జి లతా టి ధనలక్ష్మి కే శ్రీనివాస్ రెడ్డి, బి కోటేశ్వరరావు యు కాదేంద్రబాబు సిహెచ్ శ్రీమన్నారాయణ కే వీరమల్లు శ్రీరామచంద్రమూర్తి వి రామ్ మోహన్ రావు ఎన్ శ్రీనివాస్ తో పాటు కంభంపాటి గుప్తా ప్రభువు ధారా రంజిత్ ధారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని

## జయప్రదం చేయండి



**తుంగతుర్తి డిసెంబర్ 27 (జనంసాక్షి)**
మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపు పై ఈనెల 29న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మండల సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లకావత్ యాకు నాయక్ పిలుపు ఇచ్చారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తమ సొంత నిధులతో ఖర్చు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశామని చేసిన పనులకు ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు, 2019 నుండి 2024 వరకు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని దీంతో మాజీ సర్పంచులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తమ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.



## మునవత్ రమణను సన్మానించిన రేగా..

**బూర్గంపహాడ్ డిసెంబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎలక్షన్లలో వార్డు మెంబర్ గా గెలుపొందిన మునవత్ రమణ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సన్మానించారు. మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన శనివారం మణుగూరులో ఏర్పాటుచేసిన అభినందన సభకు ఒకటవ వార్డు మెంబర్ మునవత్ రమణ, సీనియర్ కార్యకర్తలు ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మునవత్ రమణ ను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు బాణావత్ శ్యామ్, ఉద్యమకారుడు సయ్యద్ కరీం, అబ్దుల్, అలీ, షేక్ చిన్న హుసేన్, తేజావత్ శంకర్, తేజ, రాము సార్, ముని, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు ఆటల పోటీలు

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత




**ఖమ్మం , డిసెంబర్ 27(జనంసాక్షి)**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు ఆటల పోటీలు ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వేల్పుల విజేత తెలిపారు. అంధులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, బధిరులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, రన్నింగ్, శారీరక దివ్యాంగులకు షాట్‌పుట్, జావెలిన్ త్రో,క్యారమ్స్, బుద్ధి మాంద్యం గలవారు షాట్ పుట్, రన్నింగ్, ఆటల్లో ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులందరూ ఇట్టి ఆటలో పోటీలలో పాల్గొని విజయవంతం చేయగలరని ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## భద్రాద్రి పట్టణాన్ని హరితవనం గా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రి దే : పూనెం కృష్ణ



**భద్రాచలం డిసెంబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణాన్ని హరితవనంగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రి దే అని భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. గ్రీన్ భద్రాద్రి వారు పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ కవితా రత్నం చే మొక్కలు నాటించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి వారు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూనెం కృష్ణ కు అభినందనలు తెలియజేసిన అనంతరం, భద్రాచలంలో ఉన్న సమస్యలు, సుందర భద్రాద్రిగా తీర్చిదిద్దుటకై తగిన సూచనలు చేశారు. పూనెం కృష్ణ మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారు ఎటువంటి లాభాపేక్షలేకుండా గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా మొక్కలు నాటుతూ వాటిని సంరక్షించటం అభినందనీయమనీ, భద్రాచలం పట్టణాన్ని హరితవనంగా మార్చిన ఘనత నిస్సందేహంగా గ్రీన్ భద్రాద్రి దేనని అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని, నా కుటుంబ సభ్యులను కలుసుకున్న అనుభూతి కలిగిందని, గ్రీన్ భద్రాద్రి వారు తెలిపిన సమస్యలు, సూచనలు, సలహాలు మా వార్డు మెంబర్స్ తో చర్చించి, అందరి సహకారం తో భద్రాచలాన్ని సుందర భద్రాద్రిగా తీర్చిదిద్దుతానని తెలియజేసారు. గ్రీన్ భద్రాద్రి సభ్యులైన లయన్ యేగి సూర్యనారాయణ, డా. శివరాకృష్ణ ప్రసాద్, ఆర్. కృష్ణారెడ్డి, లాయర్ పామరాజు తిరుమలరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమల రావు, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, తిప్పన సిద్దులు మాస్టారు, బుడగం శ్రీనివాస్, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్స్ పల్లింటి దేశప్ప, గోళ్ళ భూపతిరావు, బోనాల సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, ఉమాశంకర్ నాయుడు, జి. వీరయ్య, ఆర్. రామకృష్ణారెడ్డి, డా.శివ రామకృష్ణ ప్రసాద్, శ్రీరంగం సంపత్, భీమవరపు వెంకటరెడ్డి, జిందా, దొడ్డిపట్ల కోటేష్, మరింగంటి పద్మావతి, రత్నం రమాకాంత్, సరెల్ల నరేష్, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీను, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు..

❍ సొసైటీల ఆధ్వర్యంలో యూరియా నిలవలు పుష్కలం ❍ అగ్రికల్చరల్ ఏవో మాదాబత్తుల రూప

**కల్లూరు డిసెంబర్ 27 (జనంసాక్షి)**
కల్లూరు మండలంలోని ఐదు సొసైటీల పరిధిలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని యాసంగి సాగుకు సంబంధించి రైతులు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాభత్తుల రూప తెలిపారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం రైతు వేదికలో యూరియా పంపిణీ కోసం రైతులకు అందించే కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని సొసైటీల ఆధ్వర్యంలో యూరియా లభ్యతపై వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని యాసంగిలో పంటల సాగుకు సంబంధించి యూరియా సరఫరా నిమిత్తం ముందస్తుగా కావలసిన మేరకు అంచనాలు రూపొందించడం జరిగిందన్నారు. మండలంలో యాసంగి సీజన్లో 33,740 ఎకరాలు వరి సాగు ఎనిమిది వందల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అన్నారు. రెండు పంటలు కలిపి మొత్తం 4వేల టన్నుల యూరియా అవసరం ఉందని అంచనా రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు . యూరియా సరఫరా కోసం ప్రభుత్వం యాప్ లో నమోదు చేసుకోవాలని తొలత సూచించడం జరిగిందని చెప్పారు. తదుపరి ఖమ్మం జిల్లాలో పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయనున్నట్లు ప్రకటించడంతో కల్లూరు మండలంలో సొసైటీల పరిధిలో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచి ఆయా సొసైటీల పరిధిలోని రైతు వేదికల ద్వారా వ్యవ సాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులకు ముందస్తుగా ప్రింటింగ్ చేసిన కార్డులను అందించి వ్యవసాయ శాఖ ద్వారా రిజిస్టర్లో నమోదైన భూముల వివరాల ప్రకారం ఎకరానికి మూడు కట్టలు చొప్పున రెండు నుంచి ఐదు ఎకరాల లోపు రైతులకు రెండు మూడు దఫాలుగా యూరియా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బుధవారం నుంచి సొసైటీల పరిధిలో యూరియా నిలవలు ఉంచిరైతులకు సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కల్లూరు సొసైటీ పరిధిలో బుధవారం 15 టన్నుల యూరియా, కొర్ల గూడెం లో 15 టన్నుల యూరియా అమ్మకాలు చేపట్టి నట్లు తెలిపారు. కల్లూరు సొసైటీ పరిధిలోని బత్తులపల్లి ,లోకవరం ముచ్చవరం సెంటర్లలో 60 టన్నులు నిల్వలు ఉంచినట్లు తెలిపారు చెన్నూరు సొసైటీ పరిధిలో ఎర్ర బోయినపల్లి, చంద్రుపట్ల సెంటర్లలో 40 టన్నులు, యూరియా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. చెన్నూరు, పోచవరం ,చిన్న కోరుకొండి సొసైటీల పరిధిలో ఇప్పటికే ఒక్కొక్క సొసైటీ కి 15 టన్నుల యూరియా నిల్వలు ఉంచినట్లు తెలిపారు. ఇంకా స్టాక్ పెంచి సోమవారం నుంచి ఆయా సొసైటీల పరిధిలో రైతులకు యూరియాను పంపిణీ చేయనున్నట్లు ఏవో తెలిపారు. అన్ని సొసైటీల పరిధిలో స్టాక్ ఉన్నట్లు తెలిపారు. బుధవారం నుంచి కార్డులు ప్రింటింగ్ చేపించి రైతులకు కార్డులను ముందస్తుగా అందించి. ఏఈవోల ఆధ్వర్యంలో కార్డులో రైతుల భూముల వివరాలను నమోదు చేసుకొని సొసైటీల ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. యాసంగి సీజన్ ప్రారంభంలో ఫెర్టిలైజర్ షాప్ డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉండటంతో రైతులు కావలసిన మేరకు యూరియా కొనుగోలు చేయడం జరిగిందని ప్రస్తుతం డీలర్ల వద్ద జీరో స్టాక్ ఉందని తెలిపారు. యాసంగి పంటల సాగుకు సంబంధించి యూరియా కోసం రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సకాలంలో యూరియా సరఫరా చేయటం జరుగుతుందని ఆమె తెలిపారు.







## దళ్ సింగ్, లక్కినేనిలను అభినందించిన కేటీఆర్

**టేకులపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి):**
ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఇల్లందు నియోజకవర్గా నికి చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, టేకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్ లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అభినందించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పరిచయం చేయగా,ఈ సందర్భంగా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్‌లు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన స్వామివారి శాలువ,లడ్డు ప్రసాదాన్ని కేటీఆర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,దళ్ సింగ్ నాయక్,లక్కినేని సురేందర్‌ల బీఆర్ఎస్‌లో చేరిక పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని అన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను ఇల్లందు నియోజకవర్గంలోతిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులుగా మహంకాళి



**బూర్గంపహాడ్ డిసెంబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఉప సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులుగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మహంకాళి రామారావు ని నియమిస్తూ రాష్ట్ర ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాములు నాయక్ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనకు జిల్లా అధ్యక్షులుగా బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రాములు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో ఎన్నికైన ఉపసర్పంచులకు ప్రతినిధిగా అప్పగించిన బాధ్యతను ఉపసర్పంచుల గౌరవాన్ని తగ్గించకుండా గ్రామాల అభివృద్ధిలో పోటీపడి మంచి పేరు తెచ్చుకునే విధంగా ఉప సర్పంచ్ ల అందరిని సంఘటితం చేస్తానని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ లలో ఉప సర్పంచులకు ప్రత్యేక ప్రోటోకాల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతామని పేర్కొన్నారు.



## గణిత ప్రతిభా పాట పరీక్షలో విజేతలకు బహుమతులు

**కల్లూరు డిసెంబర్ 27(జనంసాక్షి)**
తెలంగాణ గణిత ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో విజేతలైన ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతి జ్యో సాత్విక, శివనందిని,( జడ్.పి.హెచ్.ఎస్ కల్లూరు ) తృతీయ బహుమతి శివరామకృష్ణ (జడ్పిహెచ్ఎస్ చంద్రుపట్ల )కన్సోలేషన్ వీ. కావ్య (జడ్పీహెచ్ఎస్ పేరువంచ) అభిలాష్ (జిహెచ్ఎస్ కల్లూరు) తెలుగు మీడియం ప్రథమ బహుమతి నిహారిక (జడ్.పి.హెచ్.ఎస్ చంద్రుపట్ల) ద్వితీయ బహుమతి వి అక్షయ (జడ్పీహెచ్ఎస్ చంద్రుపట్ల) తృతీయ బహుమతి ఎం యశ్వంత్ (జి హెచ్ ఎస్ కల్లూరు) విజేతలకు ప్రశంసా పత్రం మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి మౌలాలి, రాజేంద్రప్రసాద్ లను, మండలంలో గణిత ఉపాధ్యాయులు సన్మానించారు ఈ కార్యక్రమంలో గణిత ఫోరం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఉప్పుసాక గ్రామ అధ్యక్షులుగా ధరావత్ రామకృష్ణ..



**బూర్గంపహాడ్ డిసెంబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక గ్రామానికి చెందిన ధరావత్ రామకృష్ణ ను భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ ఉప్పుసాక గ్రామ అధ్యక్షులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ధరావత్ రామకృష్ణ విద్యావంతుడని, పరిశ్రమల రంగంలో అనుభవం కలిగిన వ్యక్తిగా, సమాజంలో మంచి గుర్తింపు పొందారని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఆయన ఒక ఆదర్శప్రాయుడుగా నిలుస్తూ, పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయగల సామర్థ్యం కలిగిన నాయకుడని అన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ ఆశయాలకు అనుగుణంగా అంకితభావంతో పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రామకృష్ణ కీలక పాత్ర పోషిస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ నియామకానికి పార్టీ అధిష్టానం, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కి ధరావత్ రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పలువురి పై దాడి కేసు నమోదు..

**దాడి ఘటనలో కూసుమంచి వారి పై కేసు నమోదు**

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 27(జనంసాక్షి)**
దాడి కేసులో పలువురి పై రూరల్ పోలీసుల కేసు నమోదు చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ఎర్షాద్ అబ్మద్ అహ్మద్ కుటుంబ సభ్యులు ఈ నెల 24 రాత్రి రూరల్ మండలం బైపాస్ నందు గల రామ్లీలా ఫంక్షన్హాల్లో ఓ వివాహ వేడుకకు వచ్చారు. ఈ ఫంక్షన్లో పాత కక్షలను మనస్సులో పెట్టుకుని బంధువులైన ఆసియా, సుమయ, మహ్మద్ నజీర్ అహ్మద్ , అఙ్రా, ఫర్హానాలు , రుబీనా , నేహాల్లు కసిలి , ఎర్షాద్ అహ్మద్ తో పాటుగా వాళ్ల అక్కల పై దాడి చేసి గాయపరచడంతో కాకుండా చంపుతామని బెదిరించారు . ఈ ఘటనలో గాయపడ్డ మహ్మద్ ఎర్షాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు పై వ్యక్తులకు దాడి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ ముష్కరాజు తెలిపారు.

# ఘనంగా టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

## ఐడీఓసీలో ఉద్యోగుల విశేష స్పందన





**ఖమ్మం, (జనంసాక్షి):**
టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉత్సాహంగా, అధిక సంఖ్యలో పాల్గొని టీఎన్జీఓఎస్ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్.టి సంక్షేమ శాఖ, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూఓ), ఎస్.సీ సంక్షేమ శాఖ, ఎస్.సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు అలాగే ఐడీఓసీ ఖమ్మంలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని టీఎన్జీవోస్ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వం తీసుకొని యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి వెంకన్న , వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. అస్లాం ఖాన్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి, నగర శాఖ ఈసీ మెంబర్ కే. పవన్ కుమార్, ఎం. చంద్రశేఖర్, పరిపాలన అధికారి, బీసీ సంక్షేమ శాఖ, నారాయణ రెడ్డి, పరిపాలన అధికారి, ఎస్.టి సంక్షేమ శాఖ, ఖమ్మం వెక్కిరాల శ్రీనివాసరావు, పరిపాలన అధికారి, సముద్రాల శ్రీనివాసరావు, పరిపాలన అధికారి, ఎస్.సీ సంక్షేమ శాఖ, ఖమ్మం, రాంబాబు, శ్రీనివాస్, నాగార్జున, రవికిరణ్, రాకేష్, శారద, రంగు రమాదేవి తదితర ఉద్యోగులు పాల్గొని ఈ సభ్యత్వ కార్యక్రమమును విజయవంతం చేసినారు.

# డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్లే ఇవ్వాలి

- డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ డిమాండ్
- టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు కోరిన డీజేఎఫ్ టీ
- డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ ఎన్నిక
- ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులకు ఫోన్ లో వివరణ
- కన్వీనర్‌గా కాంకూరి వెంకటేశ్వరరావు, కో- కన్వీనర్లుగా వంశీ, అచ్చిరెడ్డి, వెంకటేశ్, కరుణాకర్ రెడ్డి



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి):**
డెస్క్ జర్నలిస్టులకూ గతంలోలాగే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) డిమాండ్ చేస్తోంది. అక్రిడిటేషన్ల విషయమై ఇటీవల జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252ను సవరించి డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని డీజేఎఫ్ టీ కోరుతోంది. ఖమ్మంలోని వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టుల బృందం శుక్రవారం సమావేశం అయింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వాన్ని తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు డెస్క్ జర్నలిస్టులకు మద్దతుగా నిలిచేందుకు హామీ ఇచ్చారు. ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడించారు. అక్రిడిటేషన్ల సమస్యను వివరించారు. రెండు రకాల కార్డుల విధానాన్ని తొలగించి, గతంలో ఇచ్చినట్టే అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, వర్కింగ్ జర్నలిస్టులను వేరు చేసేలా ఉన్న జీవో 252 ను వెంటనే సవరించాలని కోరారు. మొఫిసిల్, స్పోర్ట్స్, ఫీచర్స్ సినిమా, వెబ్, కల్చరల్, బిజినెస్ డెస్క్ లలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అండ్ కార్టూనిస్టులు అందరికీ గతంలో లాగే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డీజేఎఫ్ టీ కోరింది. శనివారం నుంచి నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు.

**డీజేఎఫ్ టీ కన్వీనర్‌గా వెంకటేశ్వరరావు**

డీజేఎఫ్ టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కాంకూరి వెంకటేశ్వరరావు (ఆంధ్రజ్యోతి), కో– కన్వీనర్లుగా కేతిరెడ్డి అచ్చిరెడ్డి (సాక్షి), వంశీ (ఆంధ్రప్రభ), వెంకటేశ్ (వార్త) శాబాదు కరుణాకర్ రెడ్డి (నవతెలంగాణ) ఎన్నికయ్యారు.

## గర్భిణీ స్త్రీలు అమ్మవడి 102, అంబులెన్స్108 వాహనాల

# సేవలను వినియోగించుకోండి



**పెనుబల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి):**
పెనుబల్లి,కల్లూరు మండలాల నుంచి ఖమ్మం ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి పరీక్షల కోసం అవసరమైన గర్భిణీ స్త్రీలను అమ్మ ఒడి ( 102), అంబులెన్స్ ( 108) వాహనాల ద్వారా సురక్షితంగా తీసుకెళ్తున్నట్లు వాహనాల మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ వాహనాల్లో క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలను ఇంటి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ తో పాటు స్థానిక ఆశా వర్కర్ ,కుటుంబ సభ్యులను కూడా వెంట తోడుగా తీసుకువెళ్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి ప్రసవ అనంతరం ఇంటివరకు చేరుస్తామన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని, వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# పానుగోడు ప్రధమ పౌరుడికి భాజపా ఆధ్వర్యంలో ఘనసత్కారం

## పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి, డిసెంబర్ 27 (జనం సాక్షి):**
గరిడేపల్లి మండలంలోని పొనుగోడు మేజర్ గ్రామపంచాయతీ కి జరిగిన ఎన్నికల్లో అత్యంత భారీ మెజారిటీతో విజయకేతనం ఎగరేసి సర్పంచ్ పీఠాన్ని అధిష్టించిన కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి లను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం నూతన పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు టెలికాం అడ్వైజర్ కమిటీ మాజీ బోర్డ్ మెంబర్ పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు నుండి 66 సంవత్సరాల కాలంలో పొనుగోడు గ్రామంలో ప్రతి ఎన్నిక అనేక సంఘర్షణలకు దారితీసేదని కానీ నేడు అలాంటి మసక బారిన చరిత్రను తిరగరాస్తు శాంతియుత వాతావరణంలో చిన్న అలజడికి కూడా తావు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణానికి ఆజ్యం పోసిన సర్పంచ్ వేణు పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. రాబోయే కాలంలో గ్రామంలో శాంతియుత వాతావరణానికి మన గ్రామ పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు మల్లికంటి శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ పోకల వెంకటయ్య, షేక్ మీరా, మండవ వీరయ్య, గంద్ర వెంకటరెడ్డి, యువ నాయకులు బత్తిని శివ, కోల మహేష్ తదితరులున్నారు.

# జీవాల సంరక్షణకు నట్టల మందు తప్పనిసరి

## పశువైద్య అధికారి డా. సాయి రామ్ చరణ్



**గుర్రంపోడు: డిసెంబర్ 27 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల పరిధిలోని ఆమ్లూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీమతి మేకల రమణ, మేకల సత్యనారాయణ యాదవ్, ఉపసర్పంచ్ బొమ్ము బాలకృష్ణ హాజరై పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి డాక్టర్ సాయి రామ్ చరణ్ మాట్లాడుతూ.. వర్షాకాలం, చలికాలం సమయాల్లో జీవాలకు సోకే అంతర్గత పరాన్నజీవుల వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని, నట్టల మందు వేయించడం ద్వారా వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏలు స్వాతి, శ్రావ్య, ఓఎస్ రమేశ్వరమ్మ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. పశువుల ఆరోగ్యంపై అధికారులు చూపిస్తున్న శ్రద్ధ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆలయాల ముఖ ద్వారాల నిర్మాణానికి 6 లక్షల రూపాయలు చలసాని రాజీవ్ విరాళం



**నేరేడుచర్ల డిసెంబర్ 27 (జనంసాక్షి) :**
నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ విజయ దుర్గ ఆలయాల ముఖ ద్వారాల నిర్మాణానికి ఆడ్రాయిట్ సొల్యూషన్స్ అధినేత చలసాని రాజీవ్ శనివారం 6 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, శ్రీ కోదండ రామాలయం చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, ఏపీడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, పొనుగోటి జంగారావు, కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, కే సూరిబాబు, ఇనపాల పిచ్చిరెడ్డి, ఉప్పల కృపాకర్, వినోద్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మందుల్లేక మూగజీవాల విలవిల!

❑చండూరు మున్సిపాలిటీలో సొంత భవనం లేక వ్యవసాయ విశ్రాంతి భవనంలో అరకొర వైద్యం..
❑భవనంపై పశు వైద్యశాల పేరు కూడా కరువు..! ❑కనీస సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతున్న పశు వైద్యశాల
❑బయట మందులు కొనలేక రైతుల ఆవేదన.. పట్టించుకోని అధికారులు




**చండూరు డిసెంబర్ 27 (జనంసాక్షి)**
ప్రభుత్వం పాడి పరిశ్రమకు పెద్దపీట వేస్తున్నా మని చెబుతున్నా... క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో పశు వైద్యశాల పరిస్థితి 'దీపం ఉన్నా వెలుగు లేనట్లు' తయారైంది. ఏళ్ళ తరబడి వ్యవసాయ విశ్రాంతి భవనం లో అరకొర వసతుల మధ్య నడుస్తున్న ఈ పశు వైద్యశాలలో, కనీస మందులు లేక మూగజీవాలు ప్రాణాలతో పోరాడాల్సిన దుస్థితి నెలకొంది. భవనంపై పశు వైద్యశాల పేరు కూడా కరువైంది.గత కొంత కాలంగా ఇక్కడి పశు వైద్యశాల వ్యవసాయ విశ్రాంతి భవనంలో కొనసాగుతోంది.వైద్యం కోసం వచ్చే పశువులను కట్టేయడానికి షెడ్లు గానీ, వాటికి త్రాగునీటి వసతి గానీ లేకపోవడం గమనార్హం.

**మందుల కొరత - రైతులపై భారం**
వైద్యశాలకు వచ్చే పశువులకు ఇవ్వాల్సిన కనీస మందులు కూడా అందుబాటులో లేవు. జ్వరం, గాయాలు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన ఇంజెక్షన్లు, మాత్రలు స్టాక్ లేకపోవడంతో, వైద్యులు ప్రిస్క్రిప్షన్ రాసి బయట మెడికల్ షాపులకు పంపిస్తున్నారు. ప్రైవేటు షాపుల్లో వేల రూపాయలు వెచ్చించి మందులు కొనలేక పేద రైతులు లబోదిబోమంటున్నారు. అత్యవసర సమయంలో మందులు దొరక్క పశువుల ప్రాణా లు గాల్లో కలుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని ఉన్నతాధికారులు:**
పశు వైద్యశాలకు సొంత భవనం నిర్మించాలని, మందుల కొరతను తీర్చాలని పలుమార్లు కోరినా... అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పశు వైద్యశాలకు శాశ్వత భవనాన్ని నిర్మించి, పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలని చండూరు మండలం పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్

**నూతనకల్ డిసెంబర్ 27( జనంసాక్షి)**
మండల కేంద్రంలోని నూతనకల్ గ్రామపంచాయతీ వద్ద శనివారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను యుద్ధప్రాతి పాలికన చేస్తానని, మౌలిక వసతుల పరంగా స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ, సిసి రోడ్లు ప్రణాళిక బద్దంగా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య వి బి కే లు అనిల్,భాగ్యలక్ష్మి , మహిళలు,కారోబార్ శంబయ్య, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి అయ్యప్ప 45వ మహా మండల పూజ



**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు నందు గల అయ్యప్ప స్వామి దేవాలయం నందు శనివారం మహా మండల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామివారికి సుప్రభాత సేవ, దీపారాధన, లక్ష్మీ గణపతి హోమం, ధ్వజారోహణం,ఉషపూజ శివేలి, గోమాత పూజ, నవకలశ పూజ, మూలవిరాటుకు పంచామృత అభిషేకం, పాలాభిషేకం, అష్టాదశ పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం దీక్ష స్వాములతో పాటు భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందించారు.రాత్రి దివ్య పదునెట్టాంపడి పూజ కార్యక్రమం, మహాపంచామృత అభిషేకం నిర్వహించారు.నేడు నగర సంకీర్తనతో పాటు స్వామివారి ఊరేగింపును నిర్వహించనున్నారు.ఈ వేడుకలలో గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ, అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎలుగూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టెముక్కల శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ సుంకరిశెట్టి చంద్రశేఖర్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, భూపతి శ్రీనివాస్, జటంగి రవి, మానసాని నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజ జీయర్ స్వామి తో కలిసి సుదర్శన యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, డిసెంబర్ 27, ( జనంసాక్షి)**
మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం ( గీత మందిర్ ) లో ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం సుదర్శన యజ్ఞం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేయడంతో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆయనకు సాదరంగా స్వాగతం పలికి , జీయర్ స్వామి తో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారు కుశలయ్య, ప్రముఖ మిల్లర్ గుడిపాటి నవీన్, ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నట్టల నివారణ మందును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల(జనంసాక్షి):**
ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు, పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య అన్నారు.మండలంలో తాడ్వాయి గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టల నివారణతో జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.ఈ మందు ద్వారా మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.అనంతరం రైతులకు నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఇ.భాస్కర్,ఉప సర్పంచ్ సైదులు, వార్డు సభ్యులు లాలమ్మ,జిల్లేపల్లి సుమన్, పేరాల మైసయ్య, కందుల లింగయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,సైదమ్మ, సాంబయ్య, మళోత్ బిక్షం, గోపాలమిత్ర మాతంగి సైదులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల కమిటీలకు నామినేట్ చేయాలనే ఆలోచన విరమించుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు




మునగాల(జనంసాక్షి):
ప్రాథమిక సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార సంస్థలకు ప్రభుత్వం కార్యకర్తలను నామినేట్ చేసి పాలకమండలిని నియమించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు.శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్), జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి )లకు ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలో నియామకాలను జరుపుతామని అనడంలో అర్థం లేదన్నారు. రైతులు సమిష్టిగా నిర్వహించే సొసైటిల పాలకమండలి ఇప్పటి వరకు రైతు సభ్యులు తమ ప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎంపిక జరుగుతుందని,నేడు రాష్ట్ర ప్రభుత్వం పార్టీ కార్యకర్తలను నామినేట్ చేసి సహకార వ్యవస్థను ధ్వంసం చేయుటకు ప్రయాత్నాలు చేయడం అప్రజాస్వామికం అన్నారు.ఎన్నికల ఖర్చులు, గొడవలు నివారణకే ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నామని చెప్పటం సహేతుకం కాదన్నారు. పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## స్కూటీ అదుపుతప్పి యువకుడు మృతి : ఇరువురికి గాయాలు



**మిర్యాలగూడ, డిసెంబర్ 27,( జనం సాక్షి )**
మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో శుక్రవారం అర్ధరాత్రి కోదాడ- జడ్చర్ల హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదం లో సట్టు మనోజ్ (26) మృతిచెందగా, భూక్య సాయి శివ, గుడిసెల సురేష్ లు గాయాల పాలయ్యారు. రూరల్ ఎస్సై ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన మృతుడు మనోజ్ మిర్యాలగూడకు చెందిన తన మిత్రుడు రమావత్ రాకేష్ పుట్టినరోజు వేడుకలకు స్నేహితులు సాయి శివ, సురేష్ తో కలిసి హాజరయ్యారు. తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాత్రి 11 గంటల సమయంలో స్కూటీపై బయలుదేరారు. సురేష్ స్కూటీ నడుపుతుండగా మనోజ్,సాయి శివాలు వెనక కూర్చుని వెళుతున్నారు. ఈ క్రమంలో స్కూటీని అతివేగంగా నడపడంతో అవంతిపురం వద్ద కెనరా బ్యాంక్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి బోల్తాపడటంతో మనోజ్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయారు. మిగిలిన ఇద్దరికీ గాయాలయ్యాయి. మనోజ్ తండ్రి పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు

# ముఫ్తి జావిద్ హుస్సేన్ మృతి బాధాకరం

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





**దేవరకొండ, డిసెంబర్ 27(జనం సాక్షి)**
దేవరకొండ పట్టణానికి చెందిన ముఫ్తి జావిద్ హుస్సేన్ మృతి సమాజానికి తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని రాయల్ పంక్షన్ హాల్ లో జరిగిన ముఫ్తి జావిద్ హుస్సేన్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యాభై సంవత్సరాలుగా దేవరకొండలో ముఫ్తి జావిద్ హుస్సేన్ ఎనలేని సేవలు అందించాలని ఆయన గుర్తు చేశారు. అందరితో ఆపేయంగా ఉంటూ తెలంగాణ,కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో తనదైన శైలిలో సేవలందించారని ఆయన కొనియాడారు. దేవరకొండ ప్రాంతం ముఖ్యంగా ముస్లిం సమాజం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆయన అన్నారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,స్థానిక బిఅర్ఎస్ నాయకులు వాజిద్ పాషా,మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాదర్ బాబా, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ జాఫర్, మహ్మద్ నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నట్టల నిర్మూలన మందులు తాగించడం ఆరోగ్యకరం

నూతనకల్ డిసెంబర్ 27( జనం సాక్షి)
నూతనకల్ మండల కేంద్రంలోని రైతుల జీవాలకు నట్టల నిర్మూలన కార్యక్రమాన్ని శనివారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ కలిసి ప్రారంభించారు. గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తాగించడం ద్వారా చాలా ఆరోగ్యంగా ఉంటాయని ప్రభుత్వం ఇలాంటి ఉచిత కార్యక్రమాలను అమలు చేస్తున్నందున పశువులు, జీవాలు ఉన్న రైతులు సద్వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈరోజు నూతనకల్ గ్రామపంచాయతీ పరిధిలో 1145 జీవాలకు నట్టల మందులు తాగించడం జరిగిందని పశు వైద్యాధికారి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది విజయ కుమారి సాయి గోపాల్ రెడ్డి గోపాలమిత్ర సైదులు గొర్రెల కాపరరులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ○ గుడిపల్లి సర్పంచ్ కూన్రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**గుడిపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి)**
గుడిపల్లి మండలం కేంద్రంలో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు మరియు మేకలకు పంపిణీ చేస్తున్న ఉచిత నట్టల నివారణ మాత్రాలను సద్వినియోగం చేసుకువాలని గుడిపల్లి సర్పంచ్ కూన్రెడ్డి రాజశేఖర్ రెడ్డి రైతులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ముందు జాగ్రత్తగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను తీసుకొని నష్టపోకుండా జాగ్రత్త పడాలని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి మహేందర్ రెడ్డి,స్థానిక నాయకులు అర్వపల్లి నరసింహ,ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకుసాగాలి

## యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకుసాగాలని, విజ్ఞాన్స్ అందించే నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు యూనివర్సిటీ విధివిధానాలు, సంస్కృతి గురించి అవగాహన కల్పించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# బస్సును పునరుద్ధరించాలని రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేత..

**కనగల్, డిసెంబర్ 27 (జనంసాక్షి)**
నల్లగొండ డిపో నుండి వయ్య దొ రేపెల్లి, పగిడిమర్రి, షాబులాపురం, రేగట్టే, కురంపల్లి మీదుగా చండూరు, మాల్, హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులు తిరిగి పునరుద్ధించాలని కోరుతూ ఆయా గ్రామాల సర్పంచులు జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోలి జగాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ బస్సును దోరేపల్లి క్రాస్ రోడ్డు మీదుగా పుల్లయ్య గూడెం, లింగాలగూడెం, ఏమి రెడ్డిగూడెం స్టేజి, దోరేపల్లి, పగిడిమర్రి, శాబ్దలాపురం, రేగట్టే గ్రామాల రైతులు, ప్రజలు, విద్యార్థులు తమ పనుల మీద నల్లగొండ పట్టణ కేంద్రానికి వెళ్లడానికి ఎంతో సౌకర్యంగా ఉండేదని అలాగే హైదరాబాద్ నగరానికి వెళ్లడానికి కూడా సులభతరంగా ఉండేదని గుర్తు చేశారు. ఈమధ్య కాలంలో బస్సును రద్దు చేయడంతో ఈ గ్రామాల రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇక్కడి సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి ఆర్టీసీ అధికారులకు బస్సును కొనసాగించాలని సమాచారం ఇవ్వడంతోనే నేటి నుంచి బస్సు ఈ గ్రామాల నుంచి వెళుతున్నట్లు తెలియజేశారు. ఆర్ఎం కు వినతి పత్రం సమర్పించిన వారిలో సర్పంచులు కదిరే సైదులు, ఏమి రెడ్డి భూపాల్ రెడ్డి, నాగవెల్లి సైదులు, తంగిరాల అంతయ్య, భారత సాయి కుమార్ గౌడ్, కే స్వామి, కే మహేష్ తదితరులు ఉన్నారు.

# అధైర్య పడవద్దు.. అందరికీ పదవులు వస్తాయి

## పీసీసీ పరిశీలకులు బిజ్జి శత్రురావు, మానాల మోహన్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని,అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు,మానాల మోహన్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీసీసీ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్యతో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తవుతుందని, పదవులు రాని వారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు. అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని అన్నారు.ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషి చేసిన వారికే ధన్యవాదాలు తెలుపుతామన్నారు. నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రటరీలు, మండలానికో సెక్రెటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి చేస్తామన్నారు.గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయలేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి అన్ని రకాల కార్యవర్గాలు ఉన్నాయని,ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు.నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పని చేస్తూ రాబోయే జడ్పీటీసీ, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పదవులు రాలేదని బాధపడవద్దని, కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని అన్నారు.అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20శాతం పదవులు కేటాయించనున్నట్లు తెలిపారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ పాలన చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పేర్కొన్నారు.పదవులు రాని వారు అధైర్యపడకుండా శక్తి వంచన లేకుండా పని చేసి పార్టీ పటిష్టతను పెంపొందించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి):**
మండలంలోని కనుముక్కల గ్రామంలో శనివారం గ్రామ ఉపసర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి సొంత నిధులతో మూడో వార్డు డాంబర్ రోడ్డుపై పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలను ప్యాచ్ వర్క్ ద్వారా మరమ్మతులు చేపట్టారు. సుమారు రూ.20 వేల వ్యయంతో ఈ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్క శోభా శంకర్, వార్డు సభ్యులు నూకల దేవి లింగస్వామి, కొమ్ము భారతమ్మ, పడమటి శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి చంద్రశేఖర్ గౌడ్, కట్కూరి అలివేలు మంగ, షరీఫా జహంగీర్, మంచాల శంకర్, గ్రామ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జ్వరంతో ఆసుపత్రికి వచ్చిన యువకుడు మృతి

- ○ మంచినీళ్లు అనుకొని కెమికల్ తాగి మృతి చెందిన యువకుడు
- ○ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపణలు



**మిర్యాలగూడ, డిసెంబర్ 27 (జనంసాక్షి)**
జ్వరంతో బాధపడుతున్న యువకుడు తల్లితో చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే అక్కడ మంచి నీరు అనుకొని యాసిడ్ వాటర్ ను తాగడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితులు, తెలిసిన వివరాల ప్రకారం అనుముల మండలం చిన్న అనుముల గ్రామానికి చెందిన సంద్ర గణేష్(19) హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్న గణేష్ ని తల్లిదండ్రులు ఇంటికి తీసుకువచ్చారు. జ్వరం తగ్గకపోవడంతో మిర్యాలగూడలోని కృష్ణ సాయి హాస్పిటల్ కు తీసుకువచ్చారు. జ్వరం ఎక్కువగా ఉండడంతో తల్లి రామలింగమ్మ డోలో టాబ్లెట్ ను తన కుమారుడికి ఇచ్చి మంచినీళ్ల కోసం వెళ్ళింది. హాస్పిటల్లో మంచినీళ్ల క్యాన్ పక్కనే ఒక బాటిల్లో నీళ్లు ఉన్నాయి అనుకొని ఆ బాటిల్ తీసుకొని తన కుమారుడికి టాబ్లెట్ వేసి మంచినీళ్లను అందించింది. ఆ బాటిల్ లోని నీరు తాగగానే ఆ యువకుడు వెంటనే వాంతులు చేసుకొని అక్కడికక్కడే స్పృహ తప్పి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే గణేష్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మృతి చెందిన గణేష్ తల్లిదండ్రులు బంధువులు హాస్పిటల్ లో మంచినీళ్లు తాగే క్యాన్ వద్ద ప్రమాదకరమైన ఆపరేషన్ థియేటర్లో వాడే కెమికల్ ను పెట్టడం వల్లనే తన కుమారుడు చనిపోయాడని ఆరోపిస్తూ హాస్పిటల్ ఎదుట ఆందోళన చేపట్టారు. హాస్పిటల్ కు వచ్చిన రోగులు తమ అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో వాటర్ క్యాన్ వద్ద అత్యంత నిర్లక్ష్యంగా వైద్య సిబ్బంది యాసిడ్ బాటిల్ పెట్టడం వల్ల, గణేష్ తల్లి అవి మంచినీళ్లు అనుకొని కుమారుడి జ్వర తీవ్రతను తట్టుకోలేక ఇవ్వడంతో మృతి చెందడం పట్ల పలువురు కంటతడి పెట్టారు. మృతి చెందిన గణేష్ ను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ లో ఉంచగా, కేసు కాకుండా హాస్పిటల్ యాజమాన్యం బాధితులతో రాజీకి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

## ఇబ్రహీంబి కి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

### ఆమె మృతదేహానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శ

**చండూరు డిసెంబర్ 27(జనంసాక్షి)**
నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీకి చెందిన చండూరు పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ జావిద్ మాతృమూర్తి ఇబ్రహీం బి శనివారం అనారోగ్య సమస్యతో మృతి చెందినది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి వెంటనే చండూరులో వారి నివాసానికి వెల్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.





పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా తూటిపల్లి సత్తెమ్మనాగేష్ ను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ శాలువాలతో సన్మానించి,షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి,పి.ఏ.పల్లి**

## మూగజీవాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### కాల్వపల్లి సర్పంచ్ జక్కల రమణమ్మ ఎల్లయ్య



**మిర్యాలగూడ, డిసెంబర్ 27 ( జనంసాక్షి)**
మూగజీవాల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తన గ్రామపంచాయతీ పరిధిలో మూగజీవాల సంరక్షణ కోసం తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని కాల్వపల్లి సర్పంచ్ జక్కల రమణమ్మ ఎల్లయ్య అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు, నట్టల మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జక్కల రమణమ్మ ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యంపై పెంపకందారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఉచిత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలం, శీతాకాల సమయాల్లో గొర్రెలు, మేకలు అంతర్గత పరాన్నజీవుల (నట్టల) బారిన పడకుండా ఉండటానికి ఈ మందులు ఎంతోదోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం పశువైద్య సిబ్బంది మాట్లాడుతూ, నట్టల మందు వేయడం ద్వారా గొర్రెల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా మరణాల సంఖ్య తగ్గి పెంపకందారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవిందు, చిట్టెమ్మ శ్రీను, తుంగపాడు వెటర్నరీ డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ దొండ రామరాజు, యాద్గరిపల్లి సబ్ సెంటర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ శ్రీకాంత్, కాల్వపల్లి గోపాలమిత్ర మహేశ్వరం సతీష్ కుమార్ వార్డు సభ్యులు దుండిగాల వెంకటమ్మ, చింతకాయల సైదులు, తరికొప్పుల రవీందర్, యాదవ సంఘం సభ్యులు సోమనాథం, దొడ్డ రవి, గుండె పైన కిరణ్, బత్తుల సైదులు, కిన్నెర శ్రీను కిన్నెర చందన తదితరులు పాల్గొన్నారు.

### పుల్లెలంలో నేడు పాక హనుమంతు

# అలియాస్ గణేష్ అంత్యక్రియలు





**చండూరు డిసెంబర్ 27 (జనంసాక్షి)**
ఒడిస్సా రాష్ట్రం లోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత పాక హనుమంతు అలియాస్ గణేష్ మృతి చెందిన విషయం తెలిసినదే. అంత్యక్రియలు తన స్వగ్రామమైన చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో ఆదివారం జరుగనున్నాయి. ఆయన పార్థివదేహాన్ని తీసుకురావడానికి కుటుంబ సభ్యులు శుక్రవారం సాయంత్రానికి ఒడిశా రాష్ట్రం కందమాల్ జిల్లాకు చేరుకున్నారు. ఒడిస్సా రాష్ట్ర ప్రభుత్వం హనుమంతు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం అర్ధరాత్రి పుల్లెంల గ్రామానికి పార్థివదేహాన్ని తీసుకొస్తారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం రోజు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పుల్లెంల గ్రామంలోని పాత ఇంటి వద్ద ఉన్న ఖాళీ ప్రదేశాన్ని శుభ్రపరిచారు. అంత్యక్రియల ఏర్పాట్లను హనుమంతు బావ మల్లిక్ పరిశీలించి గ్రామంలోని ముఖ్యమైన వ్యక్తులతో సమావేశమై చర్చించారు.